క్లుప్తంగా

మక్కువ మండల వైఎస్సార్‌సీపీ కమిటీల నియామకం

మక్కువ: పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు నియోజకవర్గంలోని మక్కువ మండలం వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగ అధ్యక్షుల, బీసీ విభాగ కమిటీలను వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు, పార్టీకేంద్ర కార్యాలయం ప్రకటించింది. ఈ మేరకు పార్టీ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడిగా మావుడి రంగునాయుడు, యూత్ వింగ్ అధ్యక్షుడిగా మావుడి తిరుపతినాయుడులను నియమించింది.

బీసీ విభాగ కమిటీ సభ్యులు వీరే..

బీసీ విభాగ కమిటీ ప్రెసిడెంట్‌గా వాసిరెడ్డి అప్పలనాయుడు, వైస్ ప్రెసిడెంట్లుగా తీళ్ల రామకృష్ణ, రౌతు ఆదినారాయణ, జనరల్ సెక్రటరీలుగా గేదెల వెంకట రమేష్, బెల్లాన లక్ష్మి, బొత్స సింహాచలం, సెక్రటరీలుగా చింతల కృష్ణ, చీపురు రామ్మూర్తి, పెంట విశ్వేశ్వరరావు, అల్లు వెంకటరమణ, మత్స తిరుపతి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బొత్స సింహాచలం, రౌతు హరిసాయిరామకృష్ణ, కొల్లి చిన్నయ్య, ముచ్చి కృష్ణ, అల్లు కృష్ణమూర్తి, దొడ్డి శ్రీధర్, బొంగు ప్రసాద్, చింతల గోపాలకృష్ణ, అల్లు పోలమ్మ, పెంట రామకృష్ణ, చిన్ని ఈశ్వరరావు, కొట్నాన ధనుంజయరావులను నియమించారు.

ఉప ఆరోగ్య కేంద్రం తనిఖీ



మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కేవీఎస్ పద్మావతి

సీతానగరం: గ్రామాల్లో ఉన్న ఉప ఆరోగ్య కేంద్రాల ద్వారా గర్భిణులకు మెరుగైన వైద్యసేవలందించాలని, రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కేవీఎస్ పద్మావతి అన్నారు. ఈ మేరకు మండలంలోని పెదంకలాం పీహెచ్‌సీ పరిధిలో ఉన్న లక్ష్మీపురం ఉప ఆరోగ్యకేంద్రాన్ని మంగళవారం డాక్టర్ రమ్యశ్రీతో కలిసి అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ ఉప ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు సక్రమంగా నిర్వహించాలని, ఆబా ఐడీ క్రియేట్ చేయాలని సూచించారు. జననీ మిత్ర అప్లికేషన్స్ ఎలా జరుగుతున్నాయో పరిశీలించారు. సీజనల్ వ్యాధులు వచ్చే రోగులకు వైద్య సేవలందించాలని కోరారు. కార్యక్రమంలో పెదంకలాం పీహెచ్‌సీ హెల్త్ సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు సిబ్బంది పాల్గొన్నారు.

రాయితీపై కంది, రాగి విత్తనాల పంపిణీ



కోనలో పొలంబడి కార్యక్రమం నిర్వహించిన ఏవో భారతి

మక్కువ: మండలంలోని కోన, దబ్బగెడ్డ గ్రామాల్లో వ్యవసాయాధికారి చింతల భారతి ఆధ్వర్యంలో మంగళవారం పొలంబడి నిర్వహించారు. కోన గ్రామంలో రైతులు సాగుచేస్తున్న మొక్కజొన్న పంటను ఈ సందర్భంగా ఆమె పరిశీలించి మొక్కజొన్న పంటకు కత్తెరపురుగు ఆశించిందని, పురుగు నివారణకు వేపనూనె, ఇమామెక్టిన్‌బెంజోయేట్ మందును కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు. అలాగే ఆసక్తి కలిగిన గిరిజన రైతులుకు రాగి, కంది విత్తనాలను శతశాతం రాయితీపై అందించనున్నట్లు తెలిపారు. కంది విత్తనాలు పత్తిపంటలో అంతరపంటగా సాగుచేసుకోవచ్చునని, అలాగే పొలంగట్లపై వేసుకోవచ్చని తెలిపారు. విత్తనాలు రైతుసేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో వీఏఏలు రామ్‌కుమార్, సాయిప్రకాశ్ పాల్గొన్నారు.

విద్యార్థుల అవగాహన ర్యాలీ

పార్వతీపురం రూరల్: ఈగల్ బృందం నేతృత్వంలో మంగళవారం మండలంలోని నర్సిపురం జిల్లా పరిషత్ పాఠశాలలో మత్తు పదార్థాలను నిరోధించేందుకు విద్యార్థులతో అవగాహన కార్యక్రమం నిర్వహించి పాఠశాల ప్రాంగణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులతోపాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ మేరకు ఈగల్ బృంద సభ్యులు మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలు, వాటిని నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు.

అబద్ధపు ప్రచారాలను ఖండించరా?

- అధికారులను ప్రశ్నించిన మున్సిపల్ ఛైర్‌పర్సన్, కౌన్సిలర్లు



మున్సిపల్ సర్వసభ్య సమావేశం జరుగుతున్న దృశ్యం

సాలూరు: శ్యామలాంబ అమ్మవారి పండగ సమయంలో అభివృద్ధి పనులకు వైఎస్సార్‌సీపీ మున్సిపల్‌పాలకవర్గం ఆమోదం తెలిపినప్పటికీ, తాము ఆమోదం తెలపలేదని అందుకే అభివృద్ధి పనులు జరగలేదని మంత్రి సంధ్యారాణి, టీడీపీ నేతలు ఆరోపించడం, కొన్ని పత్రికలలో వార్తలు రావడాన్ని మున్సిపల్ అధికారులు ఎందుకు ఖండించలేదని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ, కౌన్సిలర్లు అధికారులను నిలదీశారు. ఈ మేరకు మున్సిపల్ ఛైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ అధ్యక్షతన కౌన్సిల్ హాల్‌లో మున్సిపల్ సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. శ్యామలాంబ అమ్మవారి పండగ సమయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో కౌన్సిల్ ఆమోదించిన అజెండా అంశాలను చదివి వినిపించాలని అధికారులను కోరారు. అమ్మవారి పండగ సమయంలో రూ.2 కోట్ల అప్పుతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు కౌన్సిల్ తీర్మానం చేసినా, తాము ఆమోదించలేదని కూటమి ప్రభుత్వ నేతలు విష ప్రచారం చేశారని మండిపడ్డారు. పండగ సమయంలో ప్రజలకు ఇబ్బంది కలగకూడదన్న ముందుచూపుతో ఛైర్‌పర్సన్, కౌన్సిలర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, మున్సిపాలిటీ తరఫున నిధులు ఖర్చు పెట్టి తాగునీరు, పారిశుద్ధ్యం పనులు చేపట్టి ప్రజలకు ఈ విభాగాల్లో ఇబ్బందులు రాకుండా చేశామని పేర్కొన్నారు. శ్యామలాంబ అమ్మవారి పండగ నేపథ్యంలో పట్టణంలో రూ.2కోట్లతో చేపట్టాల్సిన పనులకు సంబంధించి పనుల ప్రగతిపై అధికారులను కౌన్సిలర్లు ప్రశ్నించారు. దీనిపై డీఈ ప్రసాద్ మాట్లాడుతూ, పనులకు కాంట్రాక్టర్లు ముందుకురావడం లేదని తెలపగా సదరు కాంట్రాక్టర్లుకు నోటీసులు ఇచ్చి పనులు వేగవంతంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు స్పష్టం చేశారు. మున్సిపాలిటీలో ఫ్లెక్సీలు పెడుతున్న వారి నుంచి ట్యాక్సులు వసూలు చేయాలని, వారు ముందుగానే చలానా కట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కమిషనర్ కారు అద్దెను నిలుపుదల చేయాలని పాలకవర్గం నిర్ణయించింది. కార్యక్రమంలో వైస్‌ఛైర్మన్ వంగపండు అప్పలనాయుడు, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి పలువురు విద్యార్థుల ఎంపిక

మక్కువ: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిది మంది విద్యార్థులు ట్రిపుల్‌ఐటీకి ఎంపికైనట్లు హెచ్‌ఎం జి.రోజారాణి మంగళవారం తెలిపారు. మక్కువ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆర్.జ్యోత్స్న ఎ.సిరిచందన, గెంబలి శిరీషలు నూజివీడు ట్రిపుల్‌ఐటీకి, వారణాసి సుప్రియ, సీహెచ్. తనూజ, బోగి ఉజ్వలసమీర, మోనంగి దివ్య, బోగి దినేష్, డి.నందినిలు శ్రీకాకుళంలోని ట్రిపుల్‌ఐటీకి ఎంపికయ్యారని ఆమె తెలిపారు. పాఠశాలకు చెందిన 9మంది విద్యార్థులు ట్రిపుల్‌ఐటీకి ఎంపికావడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులను హెచ్‌ఎం రోజారాణి, ఉపాధ్యాయులు అభినందిం చారు.

పార్వతీపురం రూరల్‌లో...

పార్వతీపురం రూరల్: మండలంలోని పలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదోతరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించిన నలుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీలో సీట్లు పొందినట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. నర్సిపురం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన మువ్వల లిఖిత్ సాయి ఒంగోలు ట్రిపుల్ ఐటీలో, పెదబొండపల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన బోగి అంజలి నూజివీడు ట్రిపుల్ ఐటీలో, బందలుప్పి జిల్లా పరిషత్ విద్యార్థిని బి. శ్రావణి శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలో ఎమ్మార్‌నగరం జిల్లా పరిషత్ విద్యార్థిని డోకల కుశ్వంతి శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలో సీట్లు పొందారని తెలిపారు. ఈ మేరకు వారిని, తల్లిదండ్రులను ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు, పాఠశాలల సిబ్బంది అభినందించారు.

ట్రిపుల్ ఐటీకి మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

సాలూరు:మండలంలోని పురోహితునివలస మోడల్‌స్కూల్‌కు చెందిన ఆరుగురు విద్యార్థులు ఐఐఐటీకి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డా.అన్నాశామ్యూల్ ఓ ప్రకటనలో తెలిపారు. పాఠశాల విద్యార్థులు యోగేంద్ర, కోట శరణ్య, కనకల పవన్‌కుమార్, బంకపల్లి చరిష్మా, పిన్నింటి తను శ్రీ, గరికపాటి చేతనలు శ్రీకాకుళం, నూజివీడు, ఒంగోలు ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారిని ప్రిన్సిపాల్,అధ్యాపకులు అభినందించారు.

గిరిజన మహిళ భూ సమస్యకు పరిష్కారం చూపండి



గిరిజన సంక్షేమసంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి రంజిత్ కుమార్‌కు తన సమస్యను తెలియజేస్తున్న సాయమ్మ

పార్వతీపురం రూరల్: తన డీ పట్టా భూమిని తనకు అప్పగించి సమస్య పరిష్కరించాలని పార్వతీపురం మండలంలోని డికెపట్నం గ్రామానికి చెందిన గిరిజన మహిళ సిమిడి సాయమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు ఆమె గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్‌ను తన బంధువుతో కలిసి సమస్యను వివరించింది. సాయమ్మ తల్లి మారుకొండ రాములమ్మ పేరిట ఉన్న డీపట్టా భూమిని తమ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు సుమారు 50సెంట్లు మరో వ్యక్తికి అక్రమంగా అమ్మేశారని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ క్రమంలో తమ భూమి హద్దులు సర్వేచేసి ప్రభుత్వం తనకు అప్పగించాలని కోరారు. నెలరోజుల క్రితం ఈ సమస్యకు సంబంధించి సబ్‌కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. అయితే సబ్‌కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ స్పందిస్తూ భూమి అక్రమంగా అమ్మినవారిపై పీఓటీ కేసు నమోదు చేయాలని ఆదేశించినప్పటికీ అప్పటి తహసీల్దార్ ఎటువంటి చర్యలూ తీసుకోలేదని ఆరోపించింది. ఈ మేరకు పాలక రంజిత్ కుమార్ మాట్లాడుతూ గిరిజనులను పలుమార్లు ప్రభుత్వ కార్యాలయాలకు తిప్పకుండా సమస్యలపై విన్నవించేందుకు ఉన్నతాధికారుల వద్దకు వచ్చినప్పుడు వీలైనంత మేరకు పరిష్కారం చూపాలి కానీ ఇలా కార్యాలయాల చుట్టూ తిరిగేలా గురిచేయకూడదన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు తక్షణమే పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

జూలై 9న సమ్మెలో పాల్గొంటున్నాం



ఐసీడీఎస్ అధికారులకు సమ్మె నోటీసు అందిస్తున్న నాయకురాళ్లు

సాలూరు: లేబర్స్ కోడ్స్ రద్దు, అంగన్వాడీల సమస్యల పరిష్కారం తదితర ప్రధాన డిమాండ్లతో కార్మిక సంఘాల పిలుపుమేరకు వచ్చే నెల 9న దేశవ్యాప్తంగా చేపట్టనున్న సమ్మెలో పాల్గొంటున్నామని అంగన్వాడీ యూనియన్ నాయకురాళ్లు తెలిపారు.ఈ మేరకు మంగళవారం రూరల్ ప్రాజెక్టు కార్యాలయంలో అధికారులకు సమ్మె నోటీసు అందించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్‌వైనాయుడు మాట్లాడుతూ, దేశంలో నరేంద్రమోడీ అమలుచేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిలిపివేసే వరకు ఈ పోరాటాలు ఉధృతంగా కొనసాగిస్తూనే ఉంటామన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కూడా మోడీ విధానాలకు వంతపాడుతూ పనిగంటలు పెంచాలనే ఆలోచనలో ఉందని, అటువంటి నిర్ణయాలను మానుకుని,ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని అమలుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు గౌరీశ్వరి దేవి, షేక్‌షబానా, ఈశ్వరరావు, శశికళ, శేఖర్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో నూతన కమిటీల నియామకం

సాలూరు: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు సాలూరు మున్సిపాలిటీలో పలు విభాగాలకు వైఎస్సార్‌సీపీ కమిటీల నియామకాలు చేపట్టింది. ఈ నియామకాల వివరాలిలా ఉన్నాయి.

మున్సిపల్: మున్సిపల్ విభాగ కమిటీ ప్రెసిడెంట్‌గా పప్పల అప్పారావు, వైస్‌ప్రెసిడెంట్లుగా జరజాపు శ్రీనువాసరావు, కర్రిశేషులతో కూడిన 20 మంది సభ్యులు

- మున్సిపల్ బీసీ విభాగ కమిటీ ప్రెసిడెంట్‌గా మండల ఈశ్వరరావు, వైస్‌ప్రెసిడెంట్లుగా గొర్లె ఈశ్వరరావు, కొంకి రమణ మ్మలతో కూడిన 29మంది సభ్యులు
- మున్సిపల్ క్రిస్టియన్ మైనారిటీ విభాగ కమిటీ ప్రెసిడెంట్‌గా బవిరెడ్డి సన్యాసిరావు, వైస్‌ప్రెసిడెంట్లుగా తీగల సన్యాసిరావు, మరిపల మరియదాసులతో కూడిన 28 మంది సభ్యులు
- మున్సిపల్ సాంస్కృతిక విభాగ కమిటీ ప్రెసిడెంట్‌గా తాడ్డి రమణ, వైస్‌ప్రెసిడెంట్లుగా లెంక శ్రీను, కస్తూరి రామకృష్ణలతో కూడిన 28 మంది సభ్యులు
- మున్సిపల్ మహిళా విభాగ కమిటీ ప్రెసిడెంట్‌గా సారిపల్లి రాంబాయి, వైస్‌ప్రెసిడెంట్లుగా ఆకుల మహాలక్ష్మి, రాజాన శ్యామలతో కూడిన 29 మంది సభ్యులు
- మున్సిపల్ మైనారిటీ విభాగ కమిటీ ప్రెసిడెంట్‌గా షేక్ నూర్జహాన్, వైస్‌ప్రెసిడెంట్లుగా షేక్ ఖాదర్, షేక్ ఇమ్రాన్ బాషాలతో కూడిన 28 మంది సభ్యులు
- మున్సిపల్ ప్రచార విభాగ కమిటీ ప్రెసిడెంట్‌గా మెంటాడ రవికుమార్, వైస్‌ప్రెసిడెంట్లుగా గొర్లె ఎరుకునాయుడు, మేడిశెట్టి అప్పలనాయుడులతో కూడిన 28 మంది సభ్యులు
- మున్సిపల్ ఆర్‌టీఐ విభాగ కమిటీ ప్రెసిడెంట్‌గా చింతగడ మురళి, వైస్‌ప్రెసిడెంట్లుగా బండి సురేష్, తీగల అర్జునమ్మలతో కూడిన 10 మంది సభ్యులు
- రైతు విభాగ కమిటీ ప్రెసిడెంట్‌గా ముసిడిపల్లి అప్పారావు, వైస్‌ప్రెసిడెంట్లుగా రౌతు అప్పారావు, పంటల కృష్ణారావులతో కూడిన 29 మంది సభ్యులు
- ఎస్సీ విభాగ కమిటీ ప్రెసిడెంట్‌గా తీగల బలరాం, వైస్‌ప్రెసిడెంట్లుగా నిమ్మకాయల శ్రీనివాసరావు, తాలాడ రాజులతో కూడిన 28 మంది సభ్యులు
- సోషల్ మీడియా విభాగ కమిటీ ప్రెసిడెంట్‌గా కొండ్రు శివరామకృష్ణ యాదవ్, వైస్‌ప్రెసిడెంట్లుగా మజ్జి హేమభూషణ్, బాలి వెంకటేష్‌లతో కూడిన 19 మంది సభ్యులు
- ఎస్టీ విభాగ కమిటీ ప్రెసిడెంట్‌గా కుగ్గూరు లక్ష్మణ, వైస్‌ప్రెసిడెంట్లుగా దాసరి తిరుపతి, పాలవలస మధుసూదనరావులతో కూడిన 28 మంది సభ్యులు
- మున్సిపల్ విద్యార్థి విభాగ కమిటీ ప్రెసిడెంట్‌గా పంట్ల రమేష్, వైస్‌ప్రెసిడెంట్లు కొండ్రు లోకేష్, వసంతల హరీష్‌లతో కూడిన 28 మంది సభ్యులు
- వాణిజ్య విభాగ కమిటీ ప్రెసిడెంట్‌గా కోట ఈశ్వరరావు, వైస్‌ప్రెసిడెంట్లుగా ఆకేటి రామకృష్ణ, బలభద్ర శ్రీనివాసరావులతో కూడిన 28 మంది సభ్యులు
- వలంటీర్ల విభాగ కమిటీ ప్రెసిడెంట్‌గా కోనాడ పద్మాకర్, వైస్‌ప్రెసిడెంట్లుగా పిల్లా వెంకటేష్, పుప్పాల తరుణ్‌కుమార్‌లతో కూడిన 9మంది సభ్యులు
- యువజన విభాగ కమిటీ ప్రెసిడెంట్‌గా బవిరెడ్డి సత్యప్రసాద్, వైస్‌ప్రెసిడెంట్లుగా బీసపు బాలకృష్ణ, హరిఈశ్వరరావులతో కూడిన 28 మంది సభ్యులతో కమిటీ నియామకం జరిగింది.

మత్తు రహిత సమాజమే లక్ష్యం



మాట్లాడుతున్న ఎక్సైజ్ సీఐ డి.పద్మావతి

సీతానగరం: మత్తు పదార్థ రహిత సమాజ స్థాపనకు అందరూ కృషి చేయాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీతానగరం సీఐ డి.పద్మావతి అన్నారు. ఈ మేరకు అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రిన్సిపాల్ ఎల్.దాలినాయుడు ఆధ్వర్యంలో మంగళవారం ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు, విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల ప్రజల్లో వచ్చే ఆరోగ్యపరమైన సమస్యలు, రుగ్మతలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ పద్మావతి మాట్లాడుతూ మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల అనర్థాలకు పాల్పడుతున్నారన్నారు. సమాజాన్ని మత్తు నుంచి కాపాడే బాధ్యత మనందరిపై ఉందని పిలుపునిచ్చారు. ప్రజారోగ్యానికి విద్యార్థులు అవగాహన కల్పించుకుని గ్రామాల్లో ప్రజలను చైతన్య పర్చాలని కోరారు. మత్తు పదార్థాల విక్రయాలు, ప్రోత్సహించడం నేరమని ప్రజలకు తెలియ చేయాలని సూచించారు. మత్తు పదార్థాల నివారణపై ప్రచారం చేయడానికి ర్యాలీ నిర్వహించామన్నారు. కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ షరీఫ్, కాలేజీ అధ్యాపకులు డి.రామకృష్ణ, బి.అనూరాధ, కె శాంతి, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

సాగుహక్కుదారు పత్రాలు కలిగి ఉండాలి



వెంగాపురంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఏఓ శ్రావణ్‌కుమార్

బలిజిపేట: రైతులు భూ సాగుదారు హక్కు పత్రాలు కలిగి ఉండాలని ఏఓ శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు మండలంలోని వెంగాపురంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి లేని వ్యక్తి ఎవరి భూమి అయినా సాగుచేసినా, భూమి ఉండి ఎవరి భూమి అయినా సాగుచేసినా సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారి లాగిన్‌లో ఈ కార్డులు జనరేట్ చేసి ఇవ్వనున్నట్లు తెలిపారు. విత్తనోత్పత్తిపై రైతులకు అవగాహన కల్పించారు. కంది విత్తనాలను రైతులు గట్లపై వేసుకోవడం వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. నవధాన్యాల విశిష్టతను తెలియజేశారు. వరి వెదలో సస్యరక్షణ చర్యలు చేపట్టామన్నారు. పశుసంవర్ధక శాఖ సిబ్బంది మాట్లాడుతూ నీలినాలుక, జబ్బవాపు వ్యాధికి వ్యాక్సినేషన్ జరుగుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

రామవరంలో 40 మందికి వైద్యసేవలు



రామవరంలో రోగులను తనిఖీ చేస్తున్న డాక్టర్ ఉషారాణి

సీతానగరం: వర్షాలు కురుస్తున్న కారణంగా ప్రజలు తడిసి సీజనల్ వ్యాధుల బారిన పడే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీతానగరం పీహెచ్‌సీ డాక్టర్ పి.ఉషారాణి అన్నారు. ఈ మేరకు మండలంలోని రామవరంలో 104 సంచార వైద్య కేంద్రం ద్వారా మంగళవారం ఆమె ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో జలుబు, తలనొప్పి, కీళ్ళ నొప్పులతో కూడిన 50మంది పాల్గొనగా 40 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే జ్వరాల నివారణకు అవసరమైన మందులు ఉప ఆరోగ్య కేంద్రాల్లో ఉంచామని డాక్టర్ ఉషారాణి తెలిపారు. సీజనల్ వ్యాధుల నివారణకు ముందు జాగ్రత్త చర్యగా ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలియ జేశారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎస్వీ రమణ, సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు, 104 సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సచివాలయ ఉద్యోగులు

సీతానగరం: మండలంలోని సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, సమస్యలను పరిష్కరించేంత వరకూ రాష్ట్రస్థాయిలో ఆందోళన చేపట్టనున్నట్లు వివిధ శాఖల సచివాలయ ఉద్యోగులు అన్నారు. ఈ మేరకు స్థానిక మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాల ఎదుట సచివాలయ వెల్ఫేర్, మహిళాపోలీస్, ఇంజినీరింగ్ సహాయకులు, రెవెన్యూకార్యదర్శులు, పశువైద్య సహాయకులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళ వారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే సచివాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన పాలకులు ఇంతవరకూ పట్టించుకోలేదని ఆరోపించారు.ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి సర్వీస్ కమిషన్ ద్వారా పోటీ పరీక్షల్లో ఉద్యోగాలు సాధించామ న్నారు. 5 సంవత్సరాలుగా సేవలందించడంతో గ్రామాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర యూనియన్ ద్వారా వినతిపత్రాలిచ్చినా పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ ప్రసన్నకుమార్, ఎంపీడీఓ ఎంఎల్ఎన్‌ప్రసాద్‌లకు వినతిపత్రాలు అందజేశారు.

సాగుభూములపై హక్కులు కల్పించాలి

- గిరిజనుల ఆందోళన



మరణించిన వారి పేరుతో ఉన్న పాస్ పుస్తకాలను చూపిస్తున్న వారసత్వ హక్కుదారులు

పార్వతీపురం రూరల్: గిరిజన గ్రామాలకు చెందిన ప్రజలు నిత్యం సమీపంలో ఉన్న కొండలను అనుసరించి ఉన్న పోడు భూముల్లో వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తుంటారు. వారికి ప్రధానమైన జీవనాధారం పోడు వ్యవసాయమే. వారి ప్రాంతాల్లో అందే సాగునీటిని బట్టి అలాగే వాతావరణాన్ని బట్టి అందుబాటులో ఉన్న పంటలను పండించేందుకు నిత్యం శ్రమిస్తారు. అయితే వారి జీవనాధారమైన పోడు వ్యవసాయ భూములకు హక్కులు కల్పించేందుకు ఎన్నోమార్లు ప్రజాసంఘాల నాయకులతో కలిసి సంబంధిత అధికారులకు విన్నవిస్తున్నప్పటికీ వినేవారు కానీ, వారికి పోడు పట్టాలు మంజూరు చేసేవారు కానీ కరువయ్యారు. మరో ఉపాధి అవకాశాలు లేని తమకు పోడు వ్యవసాయమే ఉపాధిగా అధికారులు గుర్తించి తాము సాగు చేస్తున్న భూములకు హక్కు పత్రాలను మంజూరు చేస్తే ప్రభుత్వం ద్వారా విత్తనాలు, పెట్టుబడి సాయం, మరికొన్ని సంక్షేమ కార్యక్రమాలు రైతులకు ఇచ్చేటప్పుడు తమకు హక్కు పత్రాలు ఉంటే అర్హులమవుతామని పోడు భూములు సాగు చేసే గిరిజన రైతులు కోరుతున్నారు.

గత ప్రభుత్వంలో 40 వేల ఎకరాలకు పట్టాల పంపిణీ

గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గతంలో ఎన్నడూ లేని విధంగా ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాలతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 23,021 గిరిజన కుటుంబాలకు 40,015 ఎకరాల భూములపై సాగు హక్కులు కల్పించి అటవీ భూములను డిజిటలైజేషన్ ద్వారా సర్వే నిర్వహించి లబ్ధిదారులకు కేటాయించిన భూములకు హద్దు రాళ్లు నాటి అటవీ హక్కుల పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. అలాగే పట్టాలు పొందిన గిరిజన రైతుల భూములకు సాగు చేసుకునే నిమిత్తం వ్యవసాయశాఖ, ఉద్యానశాఖ ద్వారా జీడి మామిడి మొక్కలు, చిరుధాన్యాల విత్తనాలు, పవర్ వీడర్స్, స్ప్రేయర్స్, పవర్ టిల్లర్సు రాయితీ ద్వారా అందించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం గడుస్తున్నా సాగులో ఉన్న వారు పట్టాలకు పలు మార్లు విన్నవించి దరఖాస్తులు చేసుకున్న పట్టించుకునే వారే కరువయ్యారని గిరిజనులు వాపోతున్నారు.

వారసులకు గుర్తింపు ఇవ్వాలి.

ఇప్పటికే హక్కు పత్రాలను పొంది మరణించిన వారి పాస్ పుస్తకాలను వారి వారసులకు గుర్తింపు ఇచ్చి వారసుల పేరుమీద పాస్‌పుస్తకాలు పంపిణీ చేయాలని జిల్లా వ్యాప్తంగా పలు గిరిజన గ్రామాల్లో ఉన్న మహిళలు, హక్కు దారులు కోరుతున్నారు. ఈ సమస్యపై ఐటీడీఏ అధికారులకు, రెవెన్యూ అధికారులకు ఎన్నోమార్లు విన్నవించామని పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు.

సాలూరు మండల వైఎస్సార్‌సీపీ నియామకాలు

సాలూరు మండల సాంస్కృతిక విభాగ కమిటీ

అధ్యక్షుడు	పాలిక సూరిబాబు
ఉపాధ్యక్షుడు	పల్లి తిరుపతిరావు
జనరల్ సెక్రటరీ	రామజన్ని శాంతమ్మ
జనరల్ సెక్రటరీ	గెమ్మెల సుభారావు
జనరల్ సెక్రటరీ	చోడవరపు రమేష్
సెక్రటరీ	నందేల గిరిజ
సెక్రటరీ	చోడుపల్లి సీతమ్మ
సెక్రక్రటరీ	ఎనికిల రాధ
సెక్రటరీ	చింతగడ సత్యెమ్మ
సెక్రటరీ	చోడుపల్లి లక్ష్మి
ఎగ్జిక్యుటివ్ మెంబర్	బొడ్డుదొర పోలిరాజు
ఎగ్జిక్యుటివ్ మెంబర్	బొడ్డుదొర ధివచా
ఎగ్జిక్యుటివ్ మెంబర్	మర్రి ఆదియ్య
ఎగ్జిక్యుటివ్ మెంబర్	రామజన్ని సింహాచలం
ఎగ్జిక్యుటివ్ మెంబర్	మోసూరు సింహచలం
ఎగ్జిక్యుటివ్ మెంబర్	ఇల్లపుదొర లక్ష్మణ
ఎగ్జిక్యుటివ్ మెంబర్	కొర్రజన్ని వెంకటదొర

సాలూరు మండలం ప్రచార విభాగ కమిటీ

అధ్యక్షుడు	ఎద్దువేణు (రమేష్)
ఉపాధ్యక్షురాలు	అంపల్లి సునీత
ఉపాధ్యక్షుడు	మరడ హేమసుందరరావు
జనరల్ సెక్రటరీ	చోడుపల్లి చిలకమ్మ
జనరల్ సెక్రటరీ	బొమ్మి అరుణ
జనరల్ సెక్రటరీ	కోటరాము
సెక్రటరీ	కొల్లి లోకేష్
సెక్రటరీ	బోనుమచ్చి గంగరాజు
సెక్రటరీ	కిలపర్తి వరదంటి
సెక్రటరీ	చాసినాయిని ప్రదీప్
సెక్రటరీ	చౌక్కాపు వినోద్
ఎగ్జిక్యూటివ్ మెంబర్	అల్లు సింహాచలం
ఎగ్జిక్యూటివ్ మెంబర్	మీసాల మంగమ్మ
ఎగ్జిక్యూటివ్ మెంబర్	మురదరి సింహాచలం
ఎగ్జిక్యూటివ్ మెంబర్	జాగారపు జగదీశ్వరరావు
ఎగ్జిక్యూటివ్ మెంబర్	చింతాడ దాలిబాబు
ఎగ్జిక్యూటివ్ మెంబర్	బోలే ఈశ్వరరావు
ఎగ్జిక్యూటివ్ మెంబర్	వసంతల శంకర్రావు

సాలూరు మండలం ఆర్‌టీఐ కమిటీ

అధ్యక్షుడు	బొల్లంపల్లి సత్యదుర్గప్రసాద్
ఉపాధ్యక్షుడు	మువ్వల నారాయణ
ఉపాధ్యక్షుడు	బోను వెంకటేష్
జనరల్ సెక్రటరీ	పప్పల మహేష్
జనరల్ సెక్రటరీ	గర్భాపు శరత్
జనరల్ సెక్రటరీ	జన్ని సత్యనారాయణ
సెక్రటరీ	బెలమాల యశోద
సెక్రటరీ	బెవర త్రినాథ
సెక్రటరీ	అర్లి హరి
సెక్రటరీ	బర్ల లక్ష్మణ
సెక్రటరీ	కొట్టక్కి సుమ
ఎగ్జిక్యూటివ్ మెంబర్	అర్లి రామకృష్ణ
ఎగ్జిక్యూటివ్ మెంబర్	బర్ల సంతోష్
ఎగ్జిక్యూటివ్ మెంబర్	బంటు త్రినాథ
ఎగ్జిక్యూటివ్ మెంబర్	జన్ని గణేష్
ఎగ్జిక్యూటివ్ మెంబర్	దేనిశెట్టి శ్రీను
ఎగ్జిక్యూటివ్ మెంబర్	గనిరెడ్డి చంద్రశేఖర్
ఎగ్జిక్యూటివ్ మెంబర్	బాసునాయని లక్ష్మునాయుడు

సాలూరు మండలం సోషల్‌మీడియా విభాగ కమిటీ

అధ్యక్షుడు	గెమ్మెల సుబ్బారావు
ఉపాధ్యక్షుడు	యద్దు రమేష్
ఉపాధ్యక్షుడు	జన్ని సురేష్
జనరల్ సెక్రటరీ	కొల్లి లోకేష్
జనరల్ సెక్రటరీ	లింగాల శ్యామలరావు
జనరల్ సెక్రటరీ	సంగిరెడ్డి అశోక్
సెక్రటరీ	ఉంగరాల శ్రీనివాసరావు
సెక్రటరీ	బోయిన వెంకటేష్
సెక్రటరీ	గర్భాపు శరత్
సెక్రటరీ	బోలే ఈశ్వరరావు
సెక్రటరీ	రమేష్ గెమ్మెల

సాలూరు మండల వాణిజ్య విభాగ కమిటీ

అధ్యక్షుడు	కర్రి గౌరీ శంకరరావు
ఉపాధ్యక్షుడు	తంగుడు తిరుపతిరావు
ఉపాధ్యక్షుడు	కరణం ఉమ
జనరల్ సెక్రటరీ	హరి వంశీ
జనరల్ సెక్రటరీ	జాగారపు యోగేశ్వరరావు
జనరల్ సెక్రటరీ	పి.వేణుగోపాలరావు
సెక్రటరీ	ఆర్నిపల్లి సరస్వతి
సెక్రటరీ	చుక్కా తమ్మయ్య
సెక్రటరీ	మామిడి ఆదినారాయణ
సెక్రటరీ	కొసర నాగేంద్ర
సెక్రటరీ	కాగాన చంద్రశేఖర్
ఎగ్జిక్యూటివ్ మెంబర్	పాలిక రవికుమార్
ఎగ్జిక్యూటివ్ మెంబర్	మీసాల లక్ష్మి
ఎగ్జిక్యూటివ్ మెంబర్	బాసునాయిని కొండల రావు
ఎగ్జిక్యూటివ్ మెంబర్	కురుపాపు అనిల్‌కుమార్
ఎగ్జిక్యూటివ్ మెంబర్	చల్లా అప్పలస్వామి
ఎగ్జిక్యూటివ్ మెంబర్	తియ్యల తిరుపతిరావు
ఎగ్జిక్యూటివ్ మెంబర్	గేదెల చరణ్

సాలూరు మండల చేనేత విభాగ కమిటీ

అధ్యక్షురాలు	వానపల్లి గోవిందమ్మ
వైస్ ప్రెసిడెంట్	మదమ్ పార్వతి
వైస్ ప్రెసిడెంట్	బొత్త గౌరి
జనరల్ సెక్రటరీ	సీరాపు అమల
జనరల్ సెక్రటరీ	మాదిమ్ ముద్ర
జనరల్ సెక్రటరీ	నామేని పూనమ్మ
సెక్రటరీ	ఆల పైడిరాజు
సెక్రటరీ	మాసాబత్తుల పద్మ
సెక్రటరీ	మాదెమ్ మంగ
సెక్రటరీ	మజ్జి శకుంతల
సెక్రటరీ	నందేల శ్రీదేవి
ఎగ్జిక్యూటివ్ మెంబర్	సింగారపు సీతమ్మ
ఎగ్జిక్యూటివ్ మెంబర్	సోముల గౌరమ్మ
ఎగ్జిక్యూటివ్ మెంబర్	బడ్నాన శ్రీను
ఎగ్జిక్యూటివ్ మెంబర్	సేనాపు సోమలింగేశ్వరరావు
ఎగ్జిక్యూటివ్ మెంబర్	బక్క అప్పారావు
ఎగ్జిక్యూటివ్ మెంబర్	బూశెట్టి తవుడు
ఎగ్జిక్యూటివ్ మెంబర్	పోతాబత్తుల లక్ష్మణరావు

సాలూరు మండల వలంటీర్ల విభాగ కమిటీ

ప్రెసిడెంట్	గుంట శ్యామలరావు
వైస్‌ప్రెసిడెంట్	గెమ్మెల అనిత
వైస్ ప్రెసిడెంట్	అధికారి ప్రియాంక
జనరల్ సెక్రటరీ	లింగా మహేష్
జనరల్ సెక్రటరీ	జరపు జగన్నాథం
జనరల్ సెక్రటరీ	చొంగలి ప్రేమ్‌కుమార్
సెక్రటరీ	తోటవల్లమ్మ
సెక్రటరీ	ఉంగరాల శ్రీనివాసరావు
సెక్రటరీ	హరి ధనుంజయ
సెక్రటరీ	జన్ని ఉష
సెక్రటరీ	గేదెల శ్యామల
ఎగ్జిక్యూటివ్ మెంబర్	సీహెచ్ నాగసాయి
ఎగ్జిక్యూటివ్ మెంబర్	కొర్ర నాగమణి
ఎగ్జిక్యూటివ్ మెంబర్	సీహెచ్ నరసమ్మ
ఎగ్జిక్యూటివ్ మెంబర్	పోతపు శాంతికుమారి